టోగ్లియాట్టి- ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాటం సమస్య (Togliatti and the Question of the Struggle against Fascism)

మార్సెల్ల,మౌరిజియోఫెరారా

ఫాసిజంపై పాల్మిరోటోగ్లియాట్టి రచనలు భారతదేశంలో విస్తృతంగా వ్యాపించాయి, 1935 జనవరి-ఏప్రిల్‌లో మాస్కోలోని మార్క్సిస్ట్-లెనినిస్ట్ స్కూల్‌లోని ఇటాలియస్ విభాగంలో ఆయన చేసిన ప్రసంగాల ఆధారంగా ఆయన రాసిన 'లెక్చర్స్ ఆఫ్ ఫాసిజం' అనే పుస్తకం ఉద్యమంలో ప్రసిద్ధి చెందింది. ఈ పుస్తకం హిందీలోకి కూడా అనువదించబడింది. టోగ్లియాట్టి, అతని భార్య మౌరిజియో, మార్సెల్లాఫెరారా రాసిన 'టోగ్లియాట్టితో సంభాషణలు' అనే పుస్తకం నుండి ఒక సారాంశాన్ని ఇక్కడ ప్రచురిస్తున్నాం, ఇది మొదట జనవరి, 1953లో ఇటలీలో ప్రచురించబడింది2. ఈ పుస్తకం రష్యస్ అనువాదం మరుసటి సంవత్సరం సోవియట్ యూనియస్‌లో ప్రచురించబడింది, దీని నుండి క్రింది అధ్యాయం ఆంగ్లంలోకి అనువదించబడింది. 1933 డిసెంబర్‌లో జరిగిన కమ్యూనిస్ట్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ 13వ ప్లీనంలో టోగ్లియట్టి చురుకుగా పాల్గొన్నారు, కాబట్టి ఈ పేజీలలో ప్రతిబింబించే అతని అభిప్రాయాలు చాలా ఆసక్తికరంగా ఉన్నాయి.3 స్టాలిస్ అనంతర కాలంలో టోగ్లియట్టి ఆధునిక రివిజనిజం మార్గదర్శకుడిగా ఎూరాడు, ఫెరారాస్ అతన్ని అనుసరించింది. ఈ అధ్యాయంపై రెండు పరిశీలనలు క్రమంలో ఉన్నాయి.

మొదటిది, కమ్యూనిస్ట్ ఉద్యమంలో ఈ అంశంపై సంవత్సరాల తరబడి జరిగిన చర్చకు ముగింపు పలికిన ఫాసిజం నిర్వచనంగా ECCI యొక్క 13వ ప్లీనంలో ఆమోదించబడినది, స్టాలిస్ నిర్ణయం అని టోగ్లియాట్టి ఇచ్చిన సమాచారం ఆధారంగా ఫెరారస్ పేర్కొంది.

కుసినెస్ నివేదిక ఆధారంగా ఫాసిజం ఈ క్రింది విధంగా నిర్వచించబడింది:

‘ఫాసిజం అనేది ద్రవ్య పెట్టుబడి యొక్క అత్యంత ప్రగతినిరోధక, అత్యంత దురభిమాన, అత్యంత సామ్రాజ్యవాద అంశాల బహిరంగ, ఉగ్రవాద నియంతృత్వం. ఫాసిజం పెటీబూర్జువా వర్గాలలో గుత్తాధిపత్య పెట్టుబడికి సామూహిక ఆధారాన్ని పొందేందుకు ప్రయత్నిస్తుంది, వారి సాధారణ జీవన విధానం నుండి బయటకు నెట్టబడిన రైతులు, చేతివృత్తులవారు, కార్యాలయ ఉద్యోగులు, పౌర సేవకులు వంటి వారిలోకి, ముఖ్యంగా పెద్ద నగరాల్లోని వర్గీకరణ లేని శక్తుల లోకి , కార్మిక వర్గంలోకి కూడా చొచ్చుకుపోవడానికి ప్రయత్నిస్తుంది.’4

“స్టాలిస్ ఈ నిర్వచనాన్ని రచించాడని” సోవియట్ నాయకుడి జీవితకాలంలో ప్రచురించబడిన టోగ్లియాట్టితో జరిగిన వారి చర్చల ఆధారంగా, ఫెరారాస్ ఇచ్చిన సమాచారం చాలా ముఖ్యమైనది.

రెండవది. ఈ పేజీలు ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాటంలో ఐక్య సంఘటన, ప్రజా సంఘటన అనే వ్యూహానికి కొత్త విధానానికి దారితీసిన, కామింటర్న్ ఆరవ కాంగ్రెస్ నుండి ఏడవ కాంగ్రెస్ వరకు పరివర్తనకు దారితీసిన పరిస్థితులను సంగ్రహంగా వివరిస్తాయి. కమ్యూనిజం శత్రువులైన ట్రాట్స్కీయిస్టులు ఈ ప్రశ్నలపై CPSU (b) మరియు కామింటర్న్ విధానాలను చాలా కాలంగా వ్యతిరేకిస్తున్నారని తెలిసినదే. అంతేకాకుండా, స్టాలిస్, కామింటర్న్ విమర్శకులు అనేకమంది ట్రాట్స్కీయిస్ట్ సిద్ధాంతాలను మౌనంగా స్వీకరించారు. బిల్ బ్లాండ్, ఫ్రాన్సిస్కో మార్టిస్ రోడ్రిగ్స్ అభిప్రాయాలు ప్రత్యేక ప్రాముఖ్యత కలిగి ఉన్నాయి. కమ్యూనిస్ట్ చరిత్రకు సంబంధించిన కథనాలలో బిల్ బ్లాండ్, ఫ్రాన్సిస్కో మార్టిస్ రోడ్రిగ్స్ అభిప్రాయాలు ఎంతో కొంత కల్పిత ప్రత్యేక ప్రాముఖ్యత కలిగి ఉన్నాయి. కమ్యూనిస్ట్ చరిత్రకు సంబంధించిన తన కల్పిత కథనాలలో, జార్జి డిమిట్రోవ్ వంటి 'నాజీయిజం ఏజెంట్లు' CPSU (b), కొమింటర్న్‌ను స్వాధీనం చేసుకున్నారని, దాని ఏడవ కాంగ్రెస్‌లో పాపులర్ ఫ్రంట్ విధానాన్ని ప్రవేశపెట్టారని వాదించారు. ఈ విశ్లేషణలను ఉత్తర అమెరికాలో అలయస్స్ కు చెందిన హరి కుమార్, జర్మనీకి చెందిన వోల్ఫ్‌గ్యాంగ్ ఎగ్గర్స్ దశాబ్దాలుగా విస్తృతంగా ప్రచారం చేశారు. 'యాంటీ-డిమిట్రోవ్ 1935/1985 - meioseculo de derrotas da revolugao' అనే సంపుటిలో, ఫ్రాన్సిస్కో మార్టిస్ రోడ్రిగ్స్, కమ్యూనిస్ట్ ఇంటర్నేషనల్ ఏడవ మహాసభ నుండి విప్లవం 'ఓటములు' కమ్యూనిస్ట్ ఇంటర్నేషనల్ ముసుగులో ఉన్న 'వామపక్షవాదం', 'అవకాశవాదం'లో, ముఖ్యంగా డిమిట్రోవ్ మాత్రమే కాకుండా స్టాలిస్, బుఖారిస్, గ్రామ్స్కి మరియు మావోల 'కేంద్రీకృతవాదం'లో మూలాలను కలిగి ఉన్నాయని వాదించారు.

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా మితవాద ప్రగతినిరోధకశక్తులు, ఫాసిజీకరణ, ఫాసిజం పెరుగుతున్నాయి.ఈ పరిస్థితులలో డిమిట్రోవ్, స్టాలిస్ నాయకత్వంలో కమ్యూనిస్ట్ ఇంటర్నేషనల్ ఏడవ మహాసభ ఆమోదించిన యునైటెడ్ ఫ్రంట్, పాపులర్ ఫ్రంట్‌పై అభిప్రాయాలు మళ్ళీ తెరపైకి వచ్చాయి. ICMLPO లోని అనేక పార్టీలు తమ దేశాలలో పాపులర్ ఫ్రంట్ వ్యూహాన్ని సరిగ్గా వర్తింపజేయడానికి ప్రయత్నించాయి. పాల్మిరో టోగ్లియాట్టి

అభిప్రాయాల ఆధారంగా ఫెరారాస్ సూచించిన ఏడవ మహాసభలో ఆమోదించబడిన సిద్ధాంతాలు ఉనికి లోకి రావడానికి గల కారణాలు సమకాలీన విలువను కలిగి ఉన్నాయి.7

విజయ సింగ్

గమనికలు

1. https://archive.org/details/LecturesOnFascism/page/n1
2. "కన్వర్సజియోని కాస్ టోగ్లియాట్టి", జనవరి 1953, "ఎడిజియోని డి కల్చురా సోషలే", ఇటలీ. ["Conversazioni con Togliatti", January 1953, "Edizioni di culturasociale", Italy.]
3. XIII ప్లీనం IKKI, స్టెనోగ్రాఫిచెస్కియోట్చెట్, పార్టిజ్‌డాట్, మోస్క్వా, 1934. [XIII Plenum IKKI, Stenograficheskiyotchet, Partizdat, Moskva, 1934.]
4. కామ్రేడ్ కూసినెస్ నివేదికపై E.C.C.I. XIII ప్లీనం ఆమోదించిన 'ఫాసిజం, యుద్ధ ప్రమాదం కమ్యూనిస్ట్ పార్టీల కర్తవ్యాలు' సిద్ధాంతం, మోడరస్ బుక్స్, లండస్, 193?, పేజీ 6. మొత్తం పత్రాన్ని చదవడం బోధనాత్మకంగా ఉంటుంది.
5. https://www.marxists.org/history/erol/uk.firstwave/mlob-mr.pdf
6. లిస్బోవా, ఎడిఫోస్డైనోసౌరో,1985; రెండవ ఎడిషన్ 2008; ఎడిఫోస్సెన్సియాస్రివల్యూషనారియస్, సావో పాలో, 2019.[Lisboa, Edifoes Dinossauro,1985; Second edition 2008; EdifoesCienciasRevolucionarias, Sao Paulo, 2019.]
7. పాపులర్ ఫ్రంట్ వ్యూహం పరిణామాన్ని అర్థం చేసుకోవడానికి ముఖ్యమైన వనరులు ఈ క్రింది సంపుటాలు: అలెగ్జాండర్ డాలిస్, ఎఫ్.ఐ. ఫిర్సోవ్, సం. 'డిమిట్రోవ్ అండ్ స్టాలిస్, 1934-1943: లెటర్స్ ఫ్రమ్ ది సోవియట్ ఆర్కైవ్స్, న్యూ హెవెన్ అండ్ లండన్: యేల్ యూనివర్సిటీ ప్రెస్, 2000 మరియు జార్జి డిమిట్రోవ్, 'డ్నెవ్నిక్ (9 మార్చి 1933-6 ఫిబ్రవరి 1949)', యూనివర్సిటీ ఇజ్డాటెల్స్వ్ 'సీవీ క్లిమెంట్ఓఖ్రిడ్స్కి,' సోఫియా, 1997.

మార్చి 1953లో (CPSU) సోవియట్ యూనియన్‌లో రివిజనిస్టులు అధికారాన్ని చేజిక్కించుకోవడం మార్క్సిస్ట్ గ్రంథాలను పూర్తిగా నాశనం చేయడానికి దారితీసింది. డిమిట్రోవ్ దీనికి ప్రత్యేక లక్ష్యంగా ఉన్నాడు, తద్వారా 1953 తర్వాత కమ్యూనిస్ట్ ఉద్యమం ప్రచురించిన డిమిట్రోవ్ రచనలు చాలా వరకు నిరుపయోగంగా మారాయి. డిమిట్రోవ్ ఆర్కైవ్‌లోని డిమిట్రోవ్ ఆర్కైవ్‌లో ఆంగ్లంలో ప్రామాణిక గ్రంథాలను ఆస్లైస్‌లో అందుబాటులో ఉంచే ప్రయత్నం జరిగింది:

https://www.revolutionarydemocracy.org/archive/#Dimitrov

ఇటాలియన్ కమ్యూనిస్టులలోనే కాదు, మొత్తం ప్రపంచ కమ్యూనిస్ట్ ఉద్యమంలో ఫాసిజం, దాని స్వభావం, దాని రాకను ఎదుర్కోవడానికి మార్గాలు, దానికి వ్యతిరేకంగా ప్రతిఘటన అనే అంశంపై అనేక చర్చలు జరిగాయి. ఇటీవల, 1928లో ఈ అంశంపై టోగ్లియాట్టి రాసిన ఒక వ్యాసం తిరిగి ప్రచురించబడింది, ఇది చాలా ఆసక్తిని కలిగించింది. ఆ సమయంలో జరిగిన చర్చల విషయాన్ని రచయిత ముందుమాటలో గుర్తు చేశాడు. " రచయిత ఇలా వ్రాస్తున్నాడు - మా పార్టీ ఫాసిజం యొక్క మూలం, వర్గ స్వభావాన్ని బలంగా వివరించింది, దీనిని బడా పారిశ్రామిక, వ్యవసాయ బూర్జువా వర్గం తీసుకువచ్చిన ప్రగతి నిరోధక ఉద్యమంగా నిర్వచించింది. ఆ సమయంలో వామపక్ష ప్రజాస్వామ్యవాదులు, సామాజిక ప్రజాస్వామ్యవాదులు సమర్థించిన దానికి పూర్తిగా భిన్నంగా ఈ ప్రకటన ఉంది. వారి అభిప్రాయం ప్రకారం, ఫాసిజం సారాంశం ప్రధానంగా సమాజంలోని కొన్ని మధ్యతరగతి వర్గాల జాతీయవాద, కార్మిక వ్యతిరేక ఔన్నత్యం ద్వారా సృష్టించబడిన చారిత్రక కంపనాలలో పొందుపరచబడింది, యుద్ధం మొదలైన వాటి ద్వారా గాడి తప్పించబడింది. సోషల్ డెమొక్రసీ వాదులు చేసిన ఈ నకిలీ ప్రకటనను వ్యతిరేకిస్తూ, ఇటాలియన్ పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి, దాని వైరుధ్యాలు, యుద్ధం ద్వారా అది మునిగిపోయిన లోతైన ఆర్థిక, రాజకీయ సంక్షోభం కారణంగా, మేము జాగ్రత్తగా అధ్యయనం చేసి మొత్తం ఉద్యమం మూలాలను బహిర్గతం చేసాము. ఈ పరిశోధన ముగింపులో, మేము "ఫాసిజం, పెట్టుబడిదారీ విధానం ఒకేలా ఉంటాయి" అనే సూత్రాన్ని అందించాము. ఈ సూత్రం పూర్తిగా సరైనది కాదని నేను ఇప్పటికే చెప్పాను. దాని అభివృద్ధిలో ఒక నిర్దిష్ట సమయంలో, పెట్టుబడిదారీ విధానం తప్పనిసరిగా ఫాసిజంలోకి మారుతుందని ఎవరైనా అర్థం చేసుకోవాలనుకుంటే అది తప్పు అవుతుంది, తిరుగులేని విధంగా. అయినప్పటికీ, ఇటలీలో ఆ సమయంలో ఏమి జరిగిందో, ఉనికిలో ఉందో, అది తీసుకువచ్చిన రాజకీయ పరిణామాల గురించిన నిర్వచనంగా ఇది పూర్తిగా సరైనది. అయితే, కమ్యూనిస్ట్ పార్టీలలో ఈ చర్చ వేరే స్థాయిలో జరుగుతోంది. ఫాసిజం వర్గ స్వభావాన్ని ఖచ్చితంగా నిర్వచించిన తర్వాత, ఉద్యమం ప్రారంభ దశలోని ప్రత్యేకతలు, అధికారంలోకి వచ్చే వరకు దాని తదుపరి అభివృద్ధి మొదలైన వాటిని విస్మరించే ధోరణి ఇక్కడ వెల్లడైంది. ఈ ధోరణి ప్రజలు తేడాలను మరచిపోయేలా చేసింది, వారు వాస్తవానికి ఫాసిజం కాని దానిని "ఫాసిజం" అని పిలవడం ప్రారంభించారు. గమనించదగ్గ విషయం ఏమిటంటే: 1928లో ఏ ప్రగతి నిరోధక ఉద్యమాన్ని అయినా "ఫాసిజం"గా

పరిగణించే ధోరణిని మేము వ్యతిరేకించాము, ఇటాలియస్ ఫాసిస్ట్ ఉద్యమ ప్రత్యేక లక్షణాలను నొక్కి చెప్పాము, ఆ తరువాత, ముఖ్యంగా హిట్లరిజం, అనేక విధాలుగా ఇటాలియస్ ఫాసిజంతో సమానంగా జర్మనీలో అభివృద్ధి చెందిన తర్వాత, జర్మనీ, ఇటలీల మధ్య వ్యత్యాసాన్ని పరిగణనలోకి తీసుకుని, జర్మనీలోని హిట్లరిస్టులు ఇక్కడ ఫాసిస్టులు చేసిన వాటిని మరలా చేయలేరని తేల్చి చెప్పిన వారిని మేము ఎల్లప్పుడూ హెచ్చరించాము. ఈ విధంగా, నేను అంతర్జాతీయ సమావేశాలలో చాలాసార్లు మాట్లాడాను.

ఈ ప్రసంగాలు 1931, 1932, ఇంకా తరువాతి సంవత్సరాలకు సంబంధించినవి. వాటిలో ముఖ్యమైనది కామింటర్న్12వ కార్యనిర్వాహక కమిటీ ప్లీనంలో చేసిన ప్రసంగం, ఇది పెట్టుబడిదారీ విధాన సాపేక్ష స్థిరీకరణకు ముగింపు వచ్చిందని, అంటే కొత్త విప్లవాత్మక సంక్షోభం సమీపిస్తుందని గుర్తించింది. అన్నింటిలో మొదటిది, టోగ్లియట్టి ఫాసిజంను "ఆదర్శీకరణ" చేయడాన్ని వ్యతిరేకించాడు, ఫాసిజం అధికారంలోకి రావడం అనివార్యమని, ఇటలీలో వలె అనివార్యమైన రాజ్య తిరుగుబాటు రూపంలో రావడం అనివార్యమని భావించే ధోరణిని వ్యతిరేకించారు. ఈ వివాదం ట్రాట్స్కీయిజంతో పాటు ఈ "అనివార్యత"పై మొత్తం సిద్ధాంతాన్ని నిర్మించిన జర్మన్ సహచరుల సమూహానికి కూడా వ్యతిరేకంగా ఉంది. రోమ్ పై దాడిని "సగం ప్లెబియస్, సగం రాజవంశ, సైనిక" రాజ్య తిరుగుబాటుగా నిర్వచించిన టోగ్లియాట్టి, "జర్మన్ పరిస్థితి యొక్క విలక్షణమైన లక్షణాలను బాగా అర్థం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంటే... రోమ్‌పై దాడి జరిగిన సమయంలో ఇటాలియస్ పరిస్థితితో బాహ్య సారూప్యతలతో ప్రారంభించడమే కాకుండా, దీనికి విరుద్ధంగా, ఈ రెండు దేశాలలో పరిస్థితిలో వ్యత్యాసాన్ని ఎత్తి చూపడం అవసరం" అని టోగ్లియాట్టి పేర్కొన్నాడు. తరువాత అతను తన విశ్లేషణను కొనసాగిస్తూ, అంతర్జాతీయ వాతావరణంలో, ప్రజల కదలికనూ, బూర్జువా రాజకీయాలలో తేడాలనూ నొక్కి చెప్పాడు. జర్మనీలో ఫాసిస్టులు అధికారంలోకి రావడం అసాధ్యమని కాదు, "రోమ్‌పై దాడికి సమానమైన సంఘటన జరగకపోయినా, ఫాసిస్ట్ నియంతృత్వాన్ని స్థాపించే అవకాశం, దీనిని తోసిపుచ్చకూడదు". బ్రూనింగ్, అతని ప్రత్యక్ష వారసులు ఆచరించే ప్రభుత్వ పద్ధతుల్లో ఫాసిస్ట్ నియంతృత్వం యొక్క అంశాలు ఇప్పటికే ఉన్నాయి. 13 మిలియన్ల మంది ఓటర్ల మద్దతుతో, ఈ ప్రజలను ప్రభావితం చేయగల విధానాలు మన వైపు నుండి అమలు చేయబడితేనే, హిట్లర్ ఫాసిజంలో, బలమైన అంతర్గత వైరుధ్యాల అభివృద్ధికి ఒక అవకాశం నిర్దిష్టమైన రీతిలో వెల్లడవుతుంది. ఈ విధంగా ప్రజల

ఉద్యమాన్ని, వారి మధ్య పనిని అధ్యయనం చేయడం ద్వారా, టోగ్లియట్టి తన మొదటి సమీక్షని ఈ విధంగా ఇచ్చాడు:

ఇకపై పనిచేయని పథకాల నుండి వైదొలగాలి. "ఒక వైపు, ప్రజా ఉద్యమ అభివృద్ధి ప్రభుత్వ సమకాలీన ప్రణాళికలకు ఆటంకం కలిగిస్తే, అది - మరోవైపు - వ్యతిరేక ప్రభావాన్ని చూపుతుంది. ప్రగతిచర్య విప్లవ శక్తులను అభివృద్ధి చేస్తుంది, అయితే విప్లవ శక్తుల అభివృద్ధి, దాని మలుపులో, ప్రతిచర్య శక్తులను అభివృద్ధి చేయడానికి, ఐక్యం చేయడానికి ప్రేరేపిస్తుంది. అల్లకల్లోల రేటుతో అభివృద్ధి చెందుతున్న ప్రజల ఉద్యమం, కొన్ని క్షణాలలో, కొన్ని పరిస్థితులలో, పూర్తి ఫాసిస్ట్ నియంతృత్వాన్ని స్థాపించే ప్రక్రియను వేగవంతం చేస్తుంది... జర్మన్ కమ్యూనిస్ట్ పార్టీ తన వ్యూహాలను వివరించడంలో, తన కర్తవ్యాన్ని నిర్వహించడంలో, నిస్సందేహంగా సంఘటనల వేగవంతమైన అభివృద్ధిని, పరిస్థితిలో చాలా పదునైన మార్పులను, గుణాత్మక ఎత్తులను ఎదుర్కొంటుందని పరిగణనలోకి తీసుకోవాలి.

తరువాత టోగ్లియట్టి ఇప్పటికే గెలిచిన జనాల సంఖ్యతో సంతృప్తి చెందకూడదని హెచ్చరిస్తూ, సంస్కరణవాదుల నేతృత్వంలోని యూనియన్లలో పనిచేయాలని, ఐక్య సంఘటన వ్యూహాలను ఎలా బాగా ఆచరించాలో నేర్చుకోవాలని పిలుపునిచ్చాడు.
"జర్మన్ కమ్యూనిస్ట్ పార్టీ బలంగా ఉంది" అని టోగ్లియట్టి ఇలా కొనసాగిస్తున్నాడు. "యుద్ధం తర్వాత ఇటాలియన్ పార్టీ కంటే ఇది ఇప్పుడు బలంగా ఉంది, జర్మన్ బూర్జువా వర్గం దానికి వ్యతిరేకంగా జాగ్రత్తగా వ్యవహరిస్తుంది: దానిని కూల్చివేసే బదులు, బూర్జువా వర్గం ప్రజలతో తన సంబంధాలను తెంచుకోవడానికి ప్రయత్నిస్తోంది. పత్రికలను, సమావేశాలను నిషేధిస్తోంది, పార్టీని పాక్షికంగా, (అకాల) అననుకూల యుద్ధాలలోకి వెళ్ళేలా రెచ్చగొడుతుంది, దానిని ఓడించడానికి, ముందుగా పెద్ద మొత్తంలో కార్మికుల నుండి దానిని వేరు చేస్తోంది. ఫాసిస్టులు రాజ్య అధికారాన్ని స్వాధీనం చేసుకునే ముందు కార్మికుల ఉద్యమ శక్తులను అణిచివేయడానికి ఇటాలియన్ బూర్జువా వర్గం కూడా ఇలాంటి వ్యూహాలను ప్రయోగించింది. ఇటలీలో, కమ్యూనిస్ట్ పార్టీ అప్పట్లో ఒక తప్పు చేసింది, (యునైటెడ్ ఫ్రంట్) ఐక్య సంఘటన వ్యూహాలను విస్తృతంగా ఉపయోగించడం ద్వారా –తిండి కోసం, స్వేచ్ఛ కోసం పోరాడు తున్న విస్తృత ప్రజలను తన చుట్టూ ఏకం చేసుకోడానికి ప్రయత్నించడానికి బదులుగా, వరుస వంటరి యుద్ధాలలో తన శక్తిని వినియోగించుకుంది. జర్మన్ పార్టీకి అటువంటి ఫ్రంట్‌ను సృష్టించే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయి... వేతనాల తగ్గింపును అంతర్జాతీయ

చర్యగా చూపబడుతోంది. దీని ఆచరణ జర్మనీలో ప్రారంభమై అన్ని పెట్టుబడిదారీ రాజ్యాలకూ వ్యాపిస్తోంది; పెరుగుతున్న నిరుద్యోగుల సంఖ్య, వారి పేదరికం, ఆర్థిక సంక్షోభం అభివృద్ధి యొక్క అనివార్య పరిణామం. గొప్ప సామాజిక పోరాటాల అభివృద్ధికి అవసరమైన అన్ని ముందస్తు పరిస్థితులు పేరుకుపోతున్న పరిస్థితిని మనం ఎదుర్కొంటున్నాము. పార్టీ అభివృద్ధిలో, ముఖ్యంగా సంస్థ స్థాయిలో దాని ప్రభావం పెరుగుదలలో మందగమనం, కార్మికుల ప్రతిఘటన, పోరాటాన్ని ఉన్నత స్థాయికి పెంచే సామర్థ్యం చాలా హానికరం. జర్మన్ పార్టీ ఇప్పుడు ఎదుర్కొంటున్న ప్రధాన కర్తవ్యం అటువంటి మందగమనాన్ని నివారించడం, కార్మికులను గెలుచుకోవడంలో ఇప్పటికే ఉన్న వెనుకబడిన స్థితిని అధిగమించడం, వారు ఇప్పటికీ సోషల్ డెమోక్రసీ నియంత్రణలో ఉన్నారు. జర్మనీలో సంఘటనల అభివృద్ధి మాత్రమే కాదు, మొత్తం యూరోపియన్ పరిస్థితిలో మార్పు ఈ కర్తవ్యాన్ని నెరవేర్చడంపై ఆధారపడి ఉంటుంది".

అందువల్ల, మనం తార్కికంగా కీలక సమస్యకు వస్తాము: "అవును, జర్మన్ కమ్యూనిస్ట్ పార్టీ చెప్పినట్లుగా, ఫాసిస్ట్ వ్యతిరేక కార్యకలాపాలు చాలా వైవిధ్యమైన రూపాలను తీసుకోవాలని, సాధ్యమైన అన్ని దిశలలో అభివృద్ధి చెందాలని చెప్పడం సరైనది. కానీ అదే సమయంలో, ఫాసిస్ట్ వ్యతిరేక పోరాటం కోసం రాజకీయంగా, సంస్థాగతంగా ప్రజలను ఏకం చేయడానికి పార్టీ అసాధారణంగా భారీ ప్రయత్నాలు చేయాలని పట్టుబట్టడం సమర్థనీయం.

మొత్తం కమ్యూనిస్ట్ ఉద్యమం నమ్మకంగా మరియు ఉత్సాహంగా నిలబడటానికి ఈ మార్గంపైనే నిలిచింది". తరువాతి సంవత్సరాల్లో, ఫాసిజం స్వభావంపై జరిగిన సైద్ధాంతిక చర్చకు స్టాలిన్ ముగింపు పలికాడు, దానిని "ఫైనాన్స్ క్యాపిటల్ యొక్క అత్యంత ప్రగతి నిరోధక, అత్యంత దురభిమాన, అత్యంత సామ్రాజ్యవాద అంశాల యొక్క (దాచబడని) బహిరంగ ఉగ్రవాద నియంతృత్వం"గా నిర్వచించాడు. సామాజిక, రాజకీయ దృగ్విషయాల మధ్య వ్యత్యాసం గురించి మార్క్సిస్ట్ ఆవశ్యకతను స్పష్టంగా, కఠినంగా వర్తింపజేసిన ఈ నిర్వచనం, హిట్లర్ అధికారంలోకి వచ్చిన తర్వాత, మొత్తం యూరప్ అంతటా ఫాసిజం వ్యాప్తి చెందడం వల్ల కూడా, అనుసరించాల్సిన రాజకీయ మార్గానికి సైద్ధాంతిక సమర్థన. అటువంటి వ్యత్యాసాన్ని గుర్తించడం వలన, ఫాసిజాన్ని ప్రతిఘటించిన, వ్యతిరేకంగా నిలిచిన అన్ని ఇతర శక్తులతో కలిసి సంబంధాలను ఏర్పరచుకోవడం, ఉమ్మడి చర్యలను నిర్వహించడం ద్వారా ఫాసిస్టులను ఒంటరిగా చేసి నాశనం చేసే అవకాశం, ఆవశ్యకత గురించి నిర్ధారణకు వచ్చింది.

ఈ దిశలో ఫాసిస్టు వ్యతిరేకుల మధ్య పరస్పర అవగాహన, సహకారాల కొత్త వాతావరణాన్ని సృష్టించడం ద్వారా నిర్దిష్ట ఫలితాలను సాధించడానికి మొదటి విజయవంతమైన ప్రయత్నం యుద్ధ ప్రమాదానికి వ్యతిరేకంగా ప్రతిఘటన ఉద్యమం, ప్రచారం కోసం (కాంగ్రెస్‌లు) మహాసభలను, మొదట ఆమ్‌స్టర్డామ్‌లో, తరువాత పారిస్‌లో ప్లెయెల్హాల్‌లో నిర్వహించడం. ఆమ్స్టర్‌డామ్(కాంగ్రెస్‌తో) మహాసభతో పాటు, సామ్రాజ్యవాద యుద్ధానికి వ్యతిరేకంగా ఇటాలియన్ కార్యాచరణ కమిటీని ఏర్పాటు చేశారు. రిపబ్లికన్ పార్టీ, మాగ్జిమలిస్ట్‌ల పార్టీ, సోషలిస్టుల బృందం ప్రతినిధులు కమ్యూనిస్టులతో కలిసి ఇందులో పాల్గొన్నారు. బెర్లిన్‌లో డిమిట్రోవ్ అరెస్టు, రీచ్‌స్టాగ్ దహనానికి సంబంధించి అతనిపై మోపబడిన ఆరోపణలకు సంబంధించి గోబెల్స్, గోరింగ్ అతనిపై కుట్ర పన్ని నీచంగా రెచ్చగొట్టడం, ఐరోపాలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అపూర్వమైన స్థాయిలో నిరసన ఉద్యమానికి దారితీసింది. ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేసే ఉద్దేశ్యంతో నాజీలు రీచ్‌స్టాగ్‌ను తగులబెట్టారు, డిమిట్రోవ్ సంఘీభావ ఉద్యమం ఫాసిజానికి వ్యతిరేకంగా మొదటి బలమైన అంతర్జాతీయ అభివ్యక్తీకరణగా మారింది. అనేక విభిన్న ధోరణులకు చెందిన సంస్థలు, వ్యక్తులు దీనిలో పాల్గొన్నారు. ఏమి చేయవచ్చు, ఏమి చేయాలి అనేదానికి ఇది ఒక గొప్ప ఉదాహరణ. లీప్జిగ్ విచారణలో అతను చేసిన వీరోచిత ప్రవర్తనకు ధన్యవాదాలు, దిమిట్రోవ్ స్వయంగా హిట్లర్ నాయకత్వాన్ని ఆశ్చర్యంలో ముంచి, ఒత్తిడికి గురి చేశాడు.

1934లో, ఆస్ట్రియా, ఫ్రాన్స్, స్పెయిన్‌లలో పరిస్థితి వేగంగా క్షీణించింది. ఫిబ్రవరిలో, ఆస్ట్రియన్ మతాధికారుల ఛాన్సలర్ డాల్ఫస్, వారి ప్రతిఘటనను అణిచివేసి, ప్రగతి నిరోధక నియంతృత్వాన్ని స్థాపించాలని ఆశించి, వియన్నా కార్మికులపై బహిరంగ సాయుధ పోరాటాన్ని ప్రారంభించాడు. అన్ని రాజకీయ ధోరణుల కార్మికులు పోరాటంలో ఐక్యమయ్యారు. దాని ఫలితంగా, ఓటమికి కారణం సోషల్ డెమోక్రసీ యొక్క తప్పుడు విధానమని గ్రహించి, ఉత్తమ సోషలిస్ట్ యోధులలో కొంత భాగం కమ్యూనిస్ట్ శ్రేణులలో చేరారు., అదే సంవత్సరం ఫిబ్రవరిలో ఫ్రాన్స్‌లో ఫాసిస్ట్ తిరుగుబాటు ప్రయత్నం తర్వాత, కార్మిక సోషలిస్టులు, కమ్యూనిస్టులు ఫాసిస్ట్ ముప్పుకు వ్యతిరేకంగా కలిసి పోరాడటం అవసరమని విశ్వసించారు. ఫ్రెంచ్ కమ్యూనిస్ట్ పార్టీ యూనిఫైడ్ ఫ్రంట్, పీపుల్స్ ఫ్రంట్ శ్రేణులలో ప్రజాస్వామ్య ఐక్యత విధానాన్ని ప్రారంభించింది, చాలా నెలల తర్వాత ఇది ఫాసిజం ఓటమికి, ఫ్రాన్స్‌లో మొత్తం పరిస్థితిలో మార్పుకు దారితీసింది. అదే సంవత్సరం అక్టోబర్‌లో, స్పెయిన్‌లో జరిగిన మరో ముఖ్యమైన సంఘటన, ఫాసిస్ట్ ముప్పును తిప్పికొట్టడానికి యూనియన్ అవసరమని

నిరూపించింది. మొత్తం స్పానిష్ దేశ అగ్రగామి దళం – అస్టురియా గని కార్మికులు - తమ లాభాలను మరియు ఉనికిని కాపాడుకోవడానికి, ప్రగతి నిరోధక ప్రభుత్వం చేసిన చర్యలకు వ్యతిరేకంగా తమ పోరాటాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం ఆయుధాలను ఉపయోగించింది, కానీ శ్రామిక ప్రజలు అందుబాటులో ఉన్న అన్ని మార్గాలతో దానికి వీరోచితంగా సమాధానం ఇచ్చారు. కమ్యూనిస్టులు, సోషలిస్టులు, అరాచకవాదులు, సోషలిస్ట్ పార్టీ నాయకత్వం కూడా ఉద్యమాన్ని రక్షించడానికి ముందుకు వచ్చాయి. కార్మికులపై అణచివేత చర్యలు తీవ్రమయ్యాయి. వేలాది మంది అరెస్టు చేయబడ్డారు. కొంతమంది ఉత్తమ యోధులు దేశం విడిచి పారిపోవాల్సి వచ్చింది.

ఇటాలియస్ ఫాసిస్ట్ వ్యతిరేక వలస వర్గాలలో, ఈ సంఘటనలన్నీ ఘనమైన సానుభూతి రేకెత్తించాయి. ముస్సోలినీ బహిరంగంగా యుద్ధానికి సిద్ధమవుతున్నాడు, మొత్తం దేశాన్ని సైనికీకరించే చర్యలు తీసుకున్నాడు, యుద్ధ సన్నాహాల్లో పారిశ్రామిక ఉత్పత్తిని దృష్టిలో ఉంచుకున్నాడు. దాని కోసం సన్నాహాలు చేయాల్సిన కీలకమైన క్షణం ఆసన్నమైంది,. "కేంద్రీకరణ" రద్దు చేయబడిన తర్వాత, ఫాసిస్ట్ వ్యతిరేక శక్తుల అన్నిటి ఐక్యతపై ఒక మార్గం తీసుకున్నారు. గత నెలల్లో పరస్పర కర్తవ్యాలను అన్నిటినీ నిర్వర్తించిన తర్వాత, ఆగస్టు 17, 1934న కమ్యూనిస్టులు, సోషలిస్టుల మధ్య యూనియస్-ఆఫ్-యాక్షన్ ఒప్పందంపై సంతకం చేయబడింది.

అప్పటి వరకు తెలియని అవకాశాలు రాజకీయాల్లోనూ, ఆచరణాత్మక కర్తవ్య నిర్వహణ లోనూ సమృద్ధిగా ఉండటంతో ఈ కొత్త ధోరణిపైన చర్చ, లోతైన వివరణ అవసరం. దీనిని సైద్ధాంతికంగానూ, చారిత్రాత్మకంగానూ సమర్థించాల్సి వచ్చింది, ఇది కమ్యూనిస్ట్ ఉద్యమం ప్రధాన సమస్యలపైన కొత్త మార్గంలో ఏర్పాటు చేయడానికి దారితీసింది. ఈ ప్రయోజనం కోసం కామింటర్న్ యొక్క ఏడవ మహాసభను పిలిచారు, లీప్‌జిగ్ విచారణ హీరో అయిన జార్జి డిమిట్రోవ్‌కు ఏర్పాట్లు చేసే బాధ్యతను అప్పగించారు. ఏర్పాట్లు చేసే పనిలో టోగ్లియాట్టిని చేర్చుకోవాలని, నివేదికను సమర్పించే బాధ్యతను అతనికి అప్పగించాలని డిమిట్రోవ్ సూచించాడు. కొంతకాలం మాస్కోలో పనిచేయడానికి వీలుగా ఇటాలియస్ విదేశీ కేంద్రం నాయకుడిగా తన భాద్యతల్ని తాత్కాలికంగా వదిలివేయమని అతను టోగ్లియాట్టిని కోరాడు.

టోగ్లియాట్టి దీనికి అంగీకరించి, మాస్కోకు వెళ్లే ముందు, రెండవ అంతర్జాతీయ సంస్థలతో లేదా కనీసం వారి దేశాలలో, అంతర్జాతీయ వేదికపై ఫాసిజానికి వ్యతిరేకంగా

నిర్ణయాత్మక పోరాటం కోసం నిలబడే సోషల్ డెమొక్రాట్ నాయకుల సమూహాలతో యూనియన్-ఆఫ్-యాక్షన్ ఒప్పందం కోసం అవకాశాన్ని గురించి స్పష్టత ఇచ్చే పనిలో నిమగ్నమయ్యాడు. స్పెయిస్ నుండి పారిపోయిన వామపక్ష సోషలిస్ట్ నాయకులను ఆయన కలిశాడు, వారితో రాజకీయ ఒప్పందం సాధ్యమే కాకుండా కార్యరూపం దాల్చడానికి దగ్గరగా ఉందని వెంటనే నమ్మాడు. ఆ సమయంలోనే ఆయనకు జూలియో అల్వారెజ్ డెల్ వాయోతో కూడా పరిచయం ఏర్పరుచుకున్నాడు, అతనితో స్నేహపూర్వక సంబంధం ఏర్పరచుకుని కొనసాగించాడు. యువ సోషలిస్టులలో ఐక్య (ఫ్రంట్) సంఘటన కోసం శక్తివంతమైన వామపక్ష ఉద్యమం ఉన్న బెల్జియంలో మరొక ప్రయత్నం జరిగింది. ఈ ధోరణికి అత్యంత ప్రసిద్ధ నాయకులు మార్టియాక్స్, హెన్రీ స్నాక్. మొదటి వ్యక్తి నిజాయితీ, నిబద్ధత, స్పష్టమైన మనస్సు కలిగిన వ్యక్తి. స్నాక్‌తో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. ఆ సమయంలో ఆయన వామపక్షానికి చెందినప్పటికీ, విశ్వాసాల కంటే వ్యక్తిగత పరిశీలనల ఆధారంగా ఆయన దానికి చెందినవారని స్పష్టమైంది. అంతర్జాతీయ ఫాసిస్ట్ వ్యతిరేక సంఘీభావ ఉమ్మడి ఉద్యమం తప్ప మరేమీ అందించని టోగ్లియట్టితో తన చర్చల సమయంలో, స్నాక్ ఒక "ఉగ్రవాది" పాత్రను పోషించాడు. కమ్యూనిస్టుల వద్ద ఆయుధాలు ఉన్నాయా, వారు వాటిని తనకు అందించడానికి సిద్ధంగా ఉన్నారా అని అతను అడిగాడు., సంభాషణ ఆ సమయంలో వాస్తవానికి ముగిసింది.

మార్సెల్ల, మౌరిజియో ఫెరారా, “టోగ్లియాట్టితో సంభాషణలు” (జీవిత చరిత్ర గమనికలు), మాస్కో, 1954, అధ్యాయం 20 (1934-35), పేజీలు 176-182.

రష్యన్ నుండి విటాలీపెర్షిన్ చే అనువదించబడింది.

-సమాప్తం-

Togliatti and the Question of the Struggle against Fascism

Marcella and Maurizio Ferrara

The writings of Palmiro Togliatti on Fascism have been widely diffused in India, his book 'Lectures on Fascism' based on his talks in the Italian section of the Marxist-Leninist School in Moscow in January-April 1935 is well-known in the movement[1]. The book has been also translated into Hindi. Here we publish an extract of the book by the political secretary of Togliatti and his wife, Maurizio and Marcella Ferrara, entitled 'Conversations with Togliatti' which was originally published in January, 1953 in Italy[2]. The Russian translation of this book was published in the Soviet Union the following year and it is from this that the following chapter has been translated into English. Togliatti had actively participated in the 13th Plenum of the Executive Committee of the Communist International in December 1933 so his views which are reflected in these pages are of considerable interest.[3] In the post-Stalin period Togliatti was to become a pioneer of modern revisionism and the Ferraras were to follow in train. Two observations on this chapter are in order.

First, the Ferraras state, on the basis of the information given by Togliatti, that the definition of Fascism which ended years of discussion on this question in the communist movement and which was adopted at the 13th Plenum of ECCI was the decision of Stalin.

Fascism had been defined in the following manner based on the report of Kuusinen:

'Fascism is the open, terrorist dictatorship of the most reactionary, most chauvinist and most imperialist elements of finance capital. Fascism tries to secure a mass basis for monopolist capital among the petty bourgeoisie, appealing to the peasantry, artisans, office employees, and civil servants who have been thrown out of their normal course of life, and particularly to the declassed elements in the big cities, also trying to penetrate into the working class.'[4]

The information of the Ferraras, based on their discussions with Togliatti and published in the lifetime of the Soviet leader, that Stalin had authored this definition, is of great significance.

Second. These pages summarise the circumstances which led to the transition from the Sixth to the Seventh Congress of the Comintern which in the fight against fascism led to a new approach to the tactic of united front and popular front. As is known the Trotskyists, the enemies of communism, have long opposed the policies of the CPSU (b) and Comintern on these questions. The Trotskyist theses, moreover, have been tacitly adopted by a number

of critics of Stalin and the Comintern. Of particular importance have been the views of Bill Bland and Francisco Martins Rodrigues. The former in his more-or-less fictional accounts of communist history argued that Stalin had lost power in the 1920s and that 'agents of Nazism' such as Georgi Dimitrov had taken over the CPSU (b) and the Comintern, introducing the policy of the Popular Front at its Seventh Congress[5]. These analyses have been diffused over decades by Hari Kumar of Alliance in North America and Wolfgang Eggers of Germany. In the volume 'Anti-Dimitrov 1935/1985 – meioseculo de derrotas da revolugao,'[6] Francisco Martins Rodrigues argues that the 'defeats' of the revolution since the Seventh Congress of the Communist International have their source in the 'leftism' and 'opportunism' under the cover of the Communist International, particularly the 'centrism' of not only Dimitrov but also of Stalin, Bukharin, Gramsci and Mao.

At present there is a rise of right reaction, fascisation and fascism across the globe. In these circumstances the views on United Front and Popular Front adopted by the Seventh Congress of the Communist International under the leadership of Dimitrov and Stalin have again come to the fore. A number of the parties of the ICMLPO have correctly sought to apply the tactic of Popular Front in their countries. The reasons for the coming into being of the theses adopted at the Seventh Congress suggested by the Ferraras, based on the views of Palmiro Togliatti, thus have a contemporary value.[7]

Vijay Singh

Notes

1. https://archive.org/details/LecturesOnFascism/page/n1

2. "Conversazioni con Togliatti", January 1953, "Edizioni di culturasociale", Italy.

3. XIII Plenum IKKI, Stenograficheskiyotchet, Partizdat, Moskva, 1934.

4. 'Fascism, the Danger of War and the Tasks of the Communist Parties' Thesis adopted by the XIII Plenum of the E.C.C.I. on the Report of Comrade Kuusinen, Modern Books, London, 193?, page 6. A reading of the entire document is instructive.

5. https://www.marxists.org/history/erol/uk.firstwave/mlob-mr.pdf

6. Lisboa, Edifoes Dinossauro,1985; Second edition 2008;

EdifoesCienciasRevolucionarias, Sao Paulo, 2019.

7. Important sources for understanding the evolution of the tactic of popular front are the volumes: Alexander Dallin, F.I. Firsov, eds. 'Dimitrov and Stalin, 1934-1943: Letters from the Soviet Archives, New Haven and London: Yale University Press, 2000 and Georgi Dimitrov, 'Dnevnik (9 mart 1933-6 fevruari 1949)', Universitetskolzdatelstvo 'Cv. Kliment Okhridski,' Sofia, 1997.

The seizure of power by revisionists in the CPSU in March 1953 led to the wholesale mutilation of the Marxist texts. Dimitrov was a particular target of this so that most of the Dimitrov writings published after 1953 by the communist movement are unusable. An attempt to make available authentic texts online in English has been made at the Dimitrov archive at:

https://www.revolutionarydemocracy.org/archive/#Dimitrov

It is not only among the Italian communists, but in the whole world communist movement that many discussions on the issue of fascism, its nature, the ways to counter its arrival, and the resistance against it, have occurred. Recently, an article by Togliatti, written on this topic in 1928, has been re-published, and caused a lot of interest. In the foreword, the author reminded about the content of the discussions held at the time. "Our party – writes the author – described the origin and the class nature of fascism rigorously, having defined it as a reactionary movement brought about by the large industrial and agricultural bourgeoisie. This statement contrasted sharply with the one advocated by left-wing democrats and social democrats at the time. In their opinion, the essence of fascism was embedded mainly in the historical convulsions brought about by nationalist and anti-proletarian exaltation of certain middle layers of society, pushed off the road by war etc. Opposing this fake statement by the social democrats, we studied carefully and exposed the roots of the whole movement, as conditioned by the development of Italian capitalism, by its contradictions, by the deep economic and political crisis into which it had been plunged by the war. In conclusion of this research, we provided the formula: "Fascism and capitalism are identical". I have already said that this formula was not completely right. It would be wrong if one wanted to interpret it as if it were imminent that at a certain moment in its development, capitalism turns into fascism necessarily and

irreversibly. Yet, it was absolutely right as a definition of what had happened and existed at the time in Italy, and right about the political consequences it brought. It was on a different level, however, that this debate was going on within the communist parties. Here a tendency was revealed to disregard – after the precise definition of fascism's class nature had been made – the specifics of the movement in its original stage as well as its further development up until coming to power and so on. This tendency led people to forgetting about the differences, and they started to call "fascism" what was not fascism in reality. It would be interesting to note: while in 1928 we opposed the tendency to consider any reactionary movement "fascism" and stressed upon the special features of the Italian fascist movement, later – and especially after Hitlerism, in many ways analogous to Italian fascism, developed in Germany – we always warned those who, considering the difference between Germany and Italy, concluded that the Hitlerites in Germany could not repeat what fascists had done here. In this way, I spoke several times at the international meetings.

These speeches are related to 1931, 1932 and the later years. The most important one was the speech at the 12th Plenum of the executive committee of the Comintern, which recognized that an end had come to the relative stabilization of capitalism, which meant the approach of a new revolutionary crisis. First of all, Togliatti opposed the "idealizing" of fascism, the tendency to consider the arrival of fascism to power as unavoidable, and unavoidably in the dramatic form of a state coup – as in Italy. This polemic was directed against Trotskyism as well as one group of German comrades who had built a whole theory upon this "unavoidability". Having defined the advance on Rome as a "half plebeian, half dynastic and military" state coup, Togliatti stated that "if one aims to understand well the distinctive features of the German situation,... not only can not one start out of external analogies with the Italian situation of the time of the advance on Rome, but, on the contrary, it is necessary to point out the difference in the situation in these two countries". Then he goes on with his analysis, underlining the differences in the international environment, the movement of the masses and the bourgeois politics. The conclusion is not the impossibility of the arrival of fascists to power in Germany, but "a prospect, which should not be ruled out, of establishment of a fascist dictatorship even if an event similar to the advance on Rome does not occur". It was already in the methods of government practiced by Bruning and his direct heirs that elements of fascist dictatorship did exist. In

Hitler's fascism, supported by 13 million voters, an opportunity for the development of strong internal contradictions reveals itself in a concrete way, but only if policies capable of influencing these masses are exercised from our side. Approaching in such a way the study of the movement by the masses and of the work among them, Togliatti makes his first conclusion: one has to break away from the schemes that no longer work. "If, on the one hand, the development of the movement by the masses hampers government's contemporary plans, it will – on the other hand – have a reverse effect. The reaction develops the forces of the revolution, while the development of the revolutionary forces, in its turn, stimulates the forces of reaction to develop and unite. The movement of the masses that develops on a turbulent rate could, at certain moments and under certain circumstances, speed up the process of installing a full fascist dictatorship... In elaborating its tactics and in organizing its work, the German Communist Party should consider the fact that it will undoubtedly encounter a very quick development of events and very sharp changes in the situation, the qualitative leaps". Then Togliatti warns against the satisfaction with the quantity of masses already won over, calls upon working within reformist-led unions and learning how to practice the tactics of a united front well.

"The German Communist Party is strong", continues Togliatti. "It is stronger now than the Italian party was after the war, and the German bourgeoisie acts carefully against it: instead of dismantling it, the bourgeoisie tries to cut its ties to the masses, banning the press and the gatherings, provoking the party to go into partial, untimely battles, in order to beat it, having isolated it from the huge masses of workers first. Similar tactics were applied by the Italian bourgeoisie in order to crush the forces of the workers' movement *before* the seizure of state power by the fascists. In Italy, the Communist Party committed an error back then, having exhausted its energy in a series of isolated battles, instead of – through the wide application of the united front tactics – trying to unite the broad masses that were fighting for their bread and their freedom around itself. The opportunities to create such a front for the German party are extremely huge... The reduction in wages is being presented as an international measure. Its application will start in Germany and spread around all capitalist states; the rising number of unemployed and their impoverishment will be an inevitable consequence of the development of the economic crisis. We are attending at a situation when all the preconditions for the development of great social battles are accumulating. The slowdown

in the development of the party and especially in the growth of its influence on the enterprise level and its ability to boost the resistance and the struggle by the workers towards a higher level would be extremely harmful. The main task the German party faces now is to avoid such a slowdown and to overcome the already existing lag behind in winning over the workers, who are still controlled by the Social Democracy. Not only the development of the events in Germany, but a change in the whole European situation depends upon the fulfillment of this task".

Thus, we come logically to the central question: "Yes, it is correct to state, as the German Communist Party states, that the antifascist activity should take most diverse forms and develop in all possible directions. But it would be justified to insist, at the same time, that the party should make exceptionally huge efforts to unite the masses politically and organizationally for the antifascist struggle".

It was this path upon which the whole communist movement came to stand confidently and enthusiastically. In the later years, it was also the theoretical debate on the nature of fascism to which Stalin put an end, having defined the latter as "unconcealed terrorist dictatorship of the most reactionary, most chauvinistic, and most imperialistic elements of finance capital". This definition, to which the Marxist imperative about the difference between the social and political phenomena is clearly and rigorously applied, was the theoretical justification of the political course that had to be followed after Hitler came to power, and also because of the spread of fascism around the whole Europe. Recognition of such a difference led to the conclusion about the possibility and necessity to isolate and smash fascists by establishing contacts and organizing joint actions together with all the other forces which resisted and stood against fascism.

The first successful attempt to achieve concrete results in this direction by means of creating a new atmosphere of mutual understanding and cooperation among the antifascists were the congresses for the organization of the resistance movement and propaganda against the danger of war – first in Amsterdam, and then in Paris in the hall of Pleyel. Simultaneously with the Amsterdam Congress, an Italian committee of action against imperialist warfare was organized. Representatives of the Republican party, the party of Maximalists, and a group of socialists participated in it together with the Communists. Dimitrov's arrest in Berlin and the silly provocation plotted against him by Goebbels and Goering regarding the accusations charged against him in relation to the arson attack on

the Reichstag, sparked a protest movement of unprecedented proportions not only in Europe, but across the globe. The Reichstag was burnt by the Nazis with the purpose to influence the social opinion, and the movement of solidarity with Dimitrov turned into a first mighty international manifestation against fascism. Organizations and individuals of many different tendencies participated in it. It was a grandiose example of what could and must be done. Hitler's leadership, taken by surprise, was pressed against the wall by Dimitrov himself, thanks to his heroic behaviour in the Leipzig trial.

In 1934, the situation in Austria, France and Spain rapidly deteriorated. In February, Austrian clerical chancellor Dollfus initiated an open armed struggle against the workers of Vienna, hoping to crush their resistance and establish a reactionary dictatorship. Workers of all political tendencies united in the struggle. As a result, part of the best socialist fighters joined the Communist ranks, having realised that the cause of the defeat was the wrong policy by Social Democracy. In France, after the attempt at a fascist coup d'état in February of the same year, worker socialists and communists becameconvinced that it was necessary to fight together against the fascist threat. The French Communist Party began the very policy of democratic unity in the ranks of a Unified Front and the People's Front, which after several months led to the defeat of fascism and a change in the overall situation in France. In October of that same year, another important event in Spain proved that a union was necessary to repel the fascist threat. The vanguard of the whole Spanish nation – the miners of Asturia – launched their struggle against the actions by the reactionary government in defence of their gains and their existence. The government resorted to the use of arms, but the working masses answered it heroically with all available means. Communists, socialists, anarchists and even the leadership of the socialist party stepped forward in defence of the movement. An avalanche of repressive measures was thrown upon the workers. Thousands were arrested. Some of the best fighters were forced to flee the country.

In the Italian anti-fascist emigration circles, all these events were met with deep empathy. Mussolini was preparing for war openly, taking measures at militarization of the whole country, orientation of industrial production at war preparation. The critical moment was approaching, for which preparation had to be made. After the "Concentration" was dissolved, a course upon the union of all the antifascist forces was taken. On August 17, 1934 a union-of-

action pact was signed between the communists and the socialists after all the mutual work that had been done in the previous months.

This new orientation in politics and in practical work, rich with opportunities unknown up to that point, required discussion and deep elaboration. It had to be theoretically and historically justified, and it led to the main questions of the Communist movement being set up in a new way. The Seventh Congress of the Comintern was called for this purpose, and Georgi Dimitrov, the hero of the Leipzig trial, was put in charge of the preparation. Dimitrov suggested to involve Togliatti in the preparation work and charge him with presenting a report. He asked Togliatti to temporarily leave his job as the leader of the Italian overseas centre in order to work in Moscow for a while.

Togliatti agreed, and, before going to Moscow, occupied himself with the task of clarifying the opportunity for the union-of-action agreement with the Second International organizations, or at least with those groups of social democratic leaders who stood for decisive struggle against fascism in their countries and on the international stage. He met with the left socialist leaders who fled Spain, and immediately became convinced that a political agreement with them was not only possible but close to being materialized. It was at that time that he also got acquainted with Julio Alvarez del Vayo, with whom a friendly relationship was set up and continued. Another attempt was made in Belgium, where a powerful left movement for a united front existed among the young socialists. The most well-known leaders of this tendency were Marteaux and Henri Spaak. The former was a man of honesty, sincerity and clear mind. Things were different with Spaak. Even though he belonged to the left at that time, it was clear that he belonged to it out of personal considerations rather than beliefs. During his talks with Togliatti who, in essence, was offering nothing more than a joint movement of international antifascist solidarity, Spaak played the role of an "extremist". He asked if the communists had weapons and if they were ready to provide them at his disposal. Of course, the conversation ended at that point.

Marcella and Maurizio Ferrara, "Conversations with Togliatti" (Biographical notes), Moscow, 1954, Chapter 20 (1934-35), pp. 176-182.

Translated from the Russian by Vitaly Pershin

Click here to return to the October 2019 index.